సాయినగర్‌కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

● ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): నాగోల్ డివిజన్ సాయినగర్‌కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. సాయినగర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ హాలులో కాలనీ సమస్యలపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్రనాథ్‌యాదవ్ పాల్గొన్నారు. సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు యుగేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి, ట్రెజరర్ శ్రీనివాసాచారి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాసరావు, అడ్వైజర్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ పూజలు

చంపాపేట, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలోని ధ్యానాంజనేయస్వామిని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ శుక్రవారం తన పుట్టినరోజును పురస్కరించుకొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ వేద పండితులు, అర్చకులు ఎమ్మెల్యేకు వేదాశీర్వచనం అందించి స్వామి వారి ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణరెడ్డి, ఈవో ఎన్.లావణ్య, ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

మన్సూరాబాద్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): డివిజన్ పరిధిలోని కాస్మోపాలిటన్‌కాలనీలోని గ్రౌండ్‌ను రూ.15లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్, జీహెచ్‌ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రౌండ్ అభివృద్ధి పనుల్లో భాగంగా మొదట బోర్‌వేయించడం, చుట్టూ చైన్‌లింక్‌మెష్, గేటు ఏర్పాటు వంటివి చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రుద్ర లక్ష్మీనర్సింహ, సత్తయ్య, జ్ఞానేశ్వర్, మల్లారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

వరద సమస్య ప్రాంతాల పరిశీలన

మన్సూరాబాద్‌లో గురువారం కురిసిన భారీ వర్షానికి వరదనీటి సమస్యకు గురైన ప్రాంతాలను కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగమయ్యనగర్‌కాలనీలోకి భారీగా వరద కొట్టుకురాగా తొలగింపు చర్యలు చేపట్టాలని, పెద్దచెరువులోకి మురుగు నీరు కల్వకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.

వరదనీటి తరలింపు పనులు చేపట్టండి : లచ్చిరెడ్డి

వనస్థలిపురం, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): వరదనీరు సాఫీగా వెళ్లడానికి అడ్డంకిగా ఉన్న చెత్త, ఇతర వ్యర్థ పదార్థాల తొలగింపు పనులు త్వరితగతిన చేపట్టాలని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని పలు కాలనీల మ్యాన్‌హోల్స్‌లో పేరుకపోయిన చెత్త, ఇతర వ్యర్థ పదార్థాలను సంబంధిత సిబ్బందితో కలిసి తొలగించారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాల అధికారులు, సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

కొత్తపేట, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): వర్షాలకు కొత్తపేట డివిజన్‌లో రహదారులు పాడయ్యాయని మరమ్మతులు చేపట్టాలని, పలు కాలనీల్లో కమ్యూనిటీ హాళ్లు, పార్కుల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ.కర్ణన్‌కు కార్పొరేటర్ పవన్‌కుమార్ విన్నవించారు. శుక్రవారం ఆయన కమిషనర్‌ను కలిసి రహదారుల సమస్యలను వివరించారు. సీసీ రోడ్లు, బీటీ రోడ్లకు నిధులు మంజూరు చేయాలని కమిషనర్‌ను కోరారు.

వరదనీటి కాల్వ పనుల పరిశీలన

కొత్తపేట : కొత్తపేట డివిజన్ కాలనీల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులను సంప్రదిస్తున్నామని కార్పొరేటర్ పవన్‌కుమార్ తెలిపారు. రాఘవేంద్ర కాలనీలో రూ.85లక్షలతో చేపట్టిన వరదనీటి కాల్వ నిర్మాణం, పార్కు ప్రహరీ, సీసీ రోడ్డు పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ షరీఫ్, నాయకులు నాయికోటి ప్రదీప్ కుమార్, సాయిపాటిల్, శరణ్, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

సంతోష్‌నగర్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): సైదాబాద్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి డివిజన్ అభివృద్ధికి సహకరించాలని కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి శుక్రవారం జోనల్ కమిషనర్ ఎస్. శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌రెడ్డిని శాలువాతో సత్కరించి పూల బొకేను అందజేశారు.



శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎంఈఓ రామారావు, కార్పొరేటర్ అరుణ

ఉపాధ్యాయ వృత్తి గొప్పది

మన్సూరాబాద్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ప్రపంచంలోనే ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని ఉప్పల్ ఎంఈఓ రామారావు, నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణాసురేంద్రనాథ్‌యాదవ్ పేర్కొన్నారు. నాగోల్ జైపురికాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన బత్తుల శ్రీనివాస్‌రెడ్డి కాప్రా మండల ప్రాథమిక ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా జైపురికాలనీ ఎంపీపీ పాఠశాలలో శుక్రవారం అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ వరలక్ష్మి, పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయుడు అనంతరెడ్డిల ఆధ్వర్యంలో శ్రీనివాస్‌రెడ్డికి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అనంతరం అతిథులతో పాటు మండలంలోని పలు పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ఎల్‌బీనగర్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): సరూర్‌నగర్ మండల ఉత్తమ ఉపాధ్యాయుడిగా విక్టోరియా మెమోరియల్ హోం పాఠశాలకు చెందిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు వైవి శివప్రసాద్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను ఎంఈఓ బాసునాయక్ శుక్రవారం సన్మానించారు. వీఎంహోం పాఠశాల గౌరవ కార్యదర్శి రామారావు, ప్రిన్సిపాల్ భాస్కర్ శ్రీనివాస్, సూపరింటెండెంట్ లక్ష్మీపార్వతి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

చంపాపేట : చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని నాగార్జున పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ మండల స్థాయిలో ఎంపికైన 30మంది ఉపాధ్యాయులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సరూర్‌నగర్ ఎంఈఓ ఆర్.బాసునాయక్ ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి మెమెంటోలను అందజేశారు. పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి వినయ్‌కుమార్, పీఆర్టీయూ టీఎస్ మాజీ అధ్యక్షుడు గోవర్ధన్‌యాదవ్, హెచ్‌ఎంలు అరుణ్‌కుమార్, ఉమాదేవి, విజయ, బసవేశ్వర్ పాల్గొన్నారు.

ఆర్తి కృష్ణన్‌కు ఉప్పల శుభాకాంక్షలు

మన్సూరాబాద్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): కర్నాటక రాష్ట్ర ఎమ్మెల్సీగా ఇటీవల నియమితులైన ఆర్తి కృష్ణన్‌కు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఇంటర్నేషనల్ వైశ్యఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా శుభాకాంక్షలు తెలిపారు. బెంగళూరులోని విధానసౌధలో శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్సీ ఆర్తి కృష్ణన్ ప్రమాణస్వీకారానికి హాజరైన ఉప్పల ఆమెను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌గుప్తా సతీమణి ఉప్పల స్వప్న, కుమారులు ఉప్పల సాయికిరణ్, ఉప్పల సాయితేజ, కోడలు శర్వరీసాయికిరణ్ పాల్గొన్నారు.



బంజారాకాలనీలో ఇళ్లలోకి చేరిన వరదనీరు





నీటిలోనే ఉన్న బంజారాకాలనీ, సత్తిరెడ్డికాలనీ

నీట మునిగిన కాలనీల్లో ఎమ్మెల్యే పర్యటన

హయత్‌నగర్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): హయత్‌నగర్ డివిజన్‌లో గురువారం కురిసిన భారీ వర్షానికి నీట మునిగిన బంజారాకాలనీ, సత్తిరెడ్డికాలనీల్లో శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి వేర్వేరుగా పర్యటించి బాధితులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వరదనీటి కాలువ ఉన్నా నీరు కాలనీలకు ఎందుకు వచ్చిందని ఎమ్మెల్యే బస్తీవాసులను అడిగి తెలుసుకున్నారు. మునగనూర్- హయత్‌నగర్ వంతెన వద్ద కొంత మేరకు కాలువ పూర్తి కానందు వల్ల వరద నీరు శ్మశానవాటిక నుంచి వచ్చి బంజారాకాలనీని ముంచేసిందని ఎమ్మెల్యేకు తెలిపారు. త్వరలో అసంపూర్తి పనులు పూర్తిచేయిస్తానని హామీ ఇచ్చారు. వరద వల్ల 15 కాలనీలకు ఇబ్బందులు కలుగుతున్నాయనే గతంలో ఇక్కడ భారీ స్థాయిలో వరదనీటి కాలువను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భాస్కర్‌సాగర్, డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, ఏఈ హేమానాయక్, నాయకులు బాలునాయక్, గోవర్ధన్‌నాయక్, మనోజ్, అంజమ్మ, మధు ముదిరాజ్, రాకేష్ పాల్గొన్నారు.

హైడ్రా సిబ్బందితో కలిసి కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి పర్యటన

డివిజన్‌లో నీట మునిగిన లక్ష్మీప్రియకాలనీ, పద్మావతికాలనీ, రాఘవేంద్రనగర్‌కాలనీ, మునగనూరు కల్వర్టు, కుమ్మరికుంటచెరువు, సత్తిరెడ్డికాలనీ, బంజారాకాలనీల్లో కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి జీహెచ్‌ఎంసీ అధికారులు, జలమండలి, విద్యుత్, హైడ్రా, డిజాస్టర్ సిబ్బందితో కలిసి పర్యటించారు. వరద నీటికి ధ్వంసం అయిన మ్యాన్‌హోల్‌లను కూడా పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న మునగనూరు- హయత్‌నగర్ వరదనీటి కాలువను త్వరగా పూర్తిచేయాలని అధికారులను కోరారు.



నీట మునిగిన బంజారాకాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

భారీ వరద దాటికి కుంగిన ఇల్లు, వంగిన విద్యుత్ ఫోల్

భారీ వర్షానికి పద్మావతికాలనీలోని ఓ ఇంటి పునాది(బెస్మెట్) కుంగింది. ఇంటి పునాది మట్టి తొలగిపోవడంతో పక్కనే ఉన్న 11కేవి విద్యుత్ స్తంభం వంగిపోయింది. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, హైడ్రా, జలమండలి, విద్యుత్, జీహెచ్‌ఎంసీ అధికారులు అక్కడికి చేరుకున్నారు. ఇంట్లో ఉన్న కేబుల్ నెట్‌వర్క్ వారికి ఖాళీ చేయించారు. విద్యుత్ అధికారులు వంగిన పోల్‌ను అక్కడి నుంచి తీసి మరోచోట నాటించారు. ఇంటి పరిసరాల వైపు ప్రజలు వెళ్లకుండా ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎం రాజ్‌గోపాల్, హైడ్రా సీఐ శ్యాంసుందర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



కాలనీలు నీట మునగడానికి కారణమైన హయత్‌నగర్- మునగనూర్ వంతెనను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి, అధికారులు

ఎమ్మెల్యే సబిత ఔదార్యం

● నెల వేతనం మాతృదేవోభవకు విరాళం

● త్వరలో చెక్కు అందజేస్తాం : కౌశిక్‌రెడ్డి వెల్లడి

సరూర్‌నగర్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): మాజీమంత్రి, ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అభాగ్యుల పట్ల తన ఔదార్యాన్ని చాటుకున్నారు.. అభాగ్యుల సేవలో కొనసాగుతున్న మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో గల నాదర్‌గుల్‌లోని మాతృదేవోభవ అనాథాశ్రమానికి తన వంతు సాయంగా ఒక నెల వేతనం విరాళంగా ఇవ్వడానికి ముందుకొచ్చారు. ఆశ్రమం కోసం నిర్మిస్తున్న సొంత భవనం కోసం ఎమ్మెల్యే స్పందించి తన ఒక నెల గౌరవ వేతనాన్ని సాయంగా ప్రకటించాలని కోరుతూ.. ఆశ్రమం నిర్వాహకుడు గట్టు గిరి ఇటీవల సోషల్ మీడియా వేదికగా వీడియో ద్వారా విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన సబిత అక్కడి పరిస్థితిని తెలుసుకుని రావాల్సిందిగా తన కుమారుడు కౌశిక్‌రెడ్డిని పురమాయించారు. ఈ క్రమంలో ఆయన శుక్రవారం బీఆర్ఎస్ బడంగ్‌పేట్ శాఖ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డితో కలిసి నాదర్‌గుల్‌లోని ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి అభాగ్యుల వివరాలు, వారికి గిరి అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు. అనంతరం స్థానికంగా కొనుగోలు చేసిన స్థలంలో చేపట్టిన సొంత భవనం నిర్మాణ పనులను సైతం ఆయన పరిశీలించారు. భవనం కోసం అయ్యే వ్యయాన్ని గిరి ఆయనకు వివరించారు.



కౌశిక్‌రెడ్డికి ఆశ్రమం గురించి వివరిస్తున్న నిర్వాహకుడు గిరి

నెల వేతనం అందజేస్తాం : కౌశిక్‌రెడ్డి వెల్లడి

ఆశ్రమాన్ని, భవన నిర్మాణాన్ని పరిశీలించిన అనంతరం కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ ఆశ్రమానికి ఎమ్మెల్యే సబితారెడ్డి సహకారం ఎల్లవేళలా ఉంటుందని పేర్కొన్నారు. గిరి విజ్ఞప్తి మేరకు అభాగ్యుల బాగోగులను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే ఒక నెల వేతనం రూ.2.30లక్షలను విరాళంగా అందజేస్తామని ఆయన చెప్పారు. త్వరలోనే తమ అమ్మగారైన సబితారెడ్డి ఆశ్రమాన్ని సందర్శించి సదరు మొత్తానికి సంబంధించిన చెక్కును అందజేస్తారని ఆయన తెలిపారు. గట్టు గిరి మాట్లాడుతూ కేవలం తమ స్థానిక ఎమ్మెల్యే మాత్రమే కాకుండా ఇతర ప్రాంతాల ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉదార హృదయులు స్పందించి భవనం నిర్మాణం కోసం ఆర్థిక సాయం అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

ఏటీఎం చోరీకి యత్నం

సంతోష్‌నగర్ : సైదాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ దొంగ ఏటీఎం చోరీకి యత్నించాడు. చివరికి తెరవకపోవడంతో ఏటీఎం యంత్రాన్ని ధ్వంసం చేసి పారిపోయాడు. సరస్వతినగర్ ప్రధాన రహదారిపై ఉన్న యాక్సిస్ బ్యాంక్ ఏటీఎంలోకి గురువారం రాత్రి 1.30గంటల సమయంలో దుండగుడు చొరబడ్డాడు. ఏటీఎం డోరు తెరవడానికి సకల ప్రయత్నాలు చేశాడు. అతను ఎంత ప్రయత్నించినా ఏటీఎం తెరవకపోవడంతో విఫలం అయ్యాడు. ఏటీఎం వుడెన్ డోర్‌ను గట్టిగా లాగాడు. అయినా ఫలితం లేకపోవడంతో కోపంతో ఏసీని లాగి పడేశాడు. ఏటీఎంలో జరుగుతున్న తతంగాన్ని ఈ-సరవేలెన్సు కెమెరాలో చూసిన బ్యాంక్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి సీసీ ఫుటేజీలను పరిశీలించారు. క్లూస్‌టీం బృందం వివరాలు సేకరించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

వనస్థలిపురం : మద్యం తాగడానికి వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వనస్థలిపురం మాంగళ్యషాపింగ్ మాల్ పక్కన ఉన్న డైమండ్ వైన్స్‌కు శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తి మద్యం సేవించడానికి వచ్చాడు. ఈ క్రమంలో అనుకోకుండా గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బీజేపీ నేతకు కేంద్రమంత్రి 'బండి' పరామర్శ

సరూర్‌నగర్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న బీజేపీ నేతను పరామర్శించడానికిగాను కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడకు వచ్చారు. ఆమన్‌గల్ సమీపంలోని కడ్తాల్‌కు చెందిన బీజేపీ నాయకుడు మోహన్‌రెడ్డి అల్మాస్‌గూడలోని రామిడి మల్లారెడ్డి కాలనీలో నివసిస్తున్నారు. ఇటీవల ఆయన అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చేరి చికిత్స చేయించుకున్నారు. అనంతరం ఇంటికి చేరుకుని విశ్రాంతి తీసుకుంటుండగా, విషయం తెలుసుకున్న కేంద్రమంత్రి బండి పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములుయాదవ్, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ తల్లోజు ఆచారితో కలిసి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటిస్తూ ధైర్యంగా ఉండాలని వారు సూచించారు. కార్యక్రమంలో బీజేపీ బడంగ్‌పేట్, మీర్‌పేట్ శాఖల అధ్యక్షులు రామిడి వీరకర్ణారెడ్డి, పసునూరి భిక్షపతిచారి, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మోహన్‌రెడ్డిని పరామర్శిస్తున్న మంత్రి సంజయ్

బీజేపీ, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులను కలిసిన అనిల్‌కుమార్

చంపాపేట : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన కుండే గణేశ్‌ను శుక్రవారం చంపాపేట డివిజన్ కుమ్మరిబస్తీకి చెందిన బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిల్వేరు అనిల్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి ఇరువురిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి నాయకత్వంలో పార్టీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేయనున్నట్లు, వచ్చే ఏడాది జరగబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయం అని అన్నారు.

నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు నివారించొచ్చు

కొత్తపేట, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి) : ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు నివారించొచ్చని టీటీఐ ఇన్‌స్పెక్టర్ రాచపుడి తెలిపారు. శుక్రవారం ఎల్బీనగర్, హయత్‌నగర్‌లలోని ప్రైవేటు స్కూళ్ల నుంచి 84మంది చిన్నారులు రాచకొండ పిల్లల ట్రాఫిక్ శిక్షణ పార్కును సందర్శించారు. వారికి లెక్చర్‌హాల్‌లో ఆకట్టుకునే నిబంధనల రైమ్స్, వీడియోలు, నిబంధనల ప్రాధాన్యతను సూచించే చిత్రాలను సిబ్బంది రమేష్, సేఫ్టీ ట్రెయినర్ ప్రవీణ్ ప్రదర్శించారు.

విద్యాసంస్థల్లో 17 కార్యక్రమాలు

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని తుక్కుగూడ, మహేశ్వరం, వనస్థలిపురంలోని ప్రైవేటు విద్యాసంస్థల్లో 17 కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో 674 మంది విద్యార్థులకు ఎస్ఐ నర్సింహారావు, ఆర్‌ఎస్ఐ సంతోష్‌కుమార్, సోమ్‌నాథ్ రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనల ప్రాధాన్యతలపై అవగాహన కల్పించారు.

మద్యంప్రియులకు డీడీ కౌన్సెలింగ్

డ్రంకెన్‌డ్రైవ్ వాహనాల తనిఖీల్లో పట్టుబడిన 72మంది మద్యంప్రియులకు 72 కుటుంబ సభ్యుల సమక్షంలో టీటీఐ లెక్చర్‌హాల్‌లో శుక్రవారం ఇన్‌స్పెక్టర్ ఎస్‌పీఓ అమరవర్ధన్‌రెడ్డి, ఎస్ఐ ఎస్‌పీఓ అల్లూరయ్య కౌన్సెలింగ్ నిర్వహించారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళి

హయత్‌నగర్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): కమ్యూనిస్టు నాయకుడు సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ రాగన్నగూడలోని సీపీఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్యదర్శి డి.కిషన్, నాయకులు నర్సింహ, ప్రణయ్, శంకర్, సత్యనారాయణ, ఆశీర్వాదం, భాస్కర్ పాల్గొన్నారు.

సరూర్‌నగర్ : ఏచూరి వర్ధంతిని శుక్రవారం మీర్‌పేట్‌లో సీపీఎం, సీపీఐ నేతలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం రంగారెడ్డి జిల్లా నాయకుడు గోరెంకల నర్సింహ, బాలాపూర్ మండల నాయకుడు దాసరి బాబు తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, ఆయా పార్టీల నేతలు ప్రకాశ్‌రెడ్డి, యాదగిరిచారి, కిషన్, రాజు, వెంకయ్య, ధనుంజయ, మల్లికార్జున్, రెడ్యానాయక్ పాల్గొన్నారు.

వనస్థలిపురం : వనస్థలిపురం సీపీఎం శాఖ ఆధ్వర్యంలో బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ ఎన్జీవోస్‌కాలనీలోని లేబర్ అడ్డ వద్ద శుక్రవారం ఏచూరి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, సీపీఎం నాయకులు పోటేపాకు రామస్వామి, ఐతరాజు అంజయ్య, పెంటయ్య, వెంకట్‌రెడ్డి, పెద్ద నర్సింహులు పాల్గొన్నారు.



సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య తదితరులు

ఎల్‌బీనగర్ : సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని ఎన్‌టీఆర్‌నగర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం ఎన్‌టీఆర్‌నగర్ కార్యదర్శి గోపీనాయక్, సరూర్‌నగర్ సర్కిల్ కార్యవర్గసభ్యులు కట్ట శ్రీనివాస్‌లు, సీపీఎం నాయకులు కళావతి, లాలునాయక్ పాల్గొన్నారు.

లంబాడీల ఆత్మగౌరవ సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

మన్సూరాబాద్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించేందుకు చేస్తున్న కుట్రలను ఖండిస్తూ ఈనెల 19న ఇందిరాపార్కు వద్ద చేపట్టే 'చలో హైదరాబాద్ - లంబాడీల ఆత్మగౌరవ సభ' కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను శుక్రవారం నగరంలోని బంజారాభవన్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి సత్యవతీరాథోడ్, మాజీ ఎంపీలు సీతారామ్‌నాయక్, మాలోత్ కవిత, రవీందర్‌నాయక్, అమర్‌సింగ్ తిలావత్, మాజీ డీజీపీ డీటీ నాయక్‌లు పాల్గొన్నారు. 19న ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే లంబాడీల ఆత్మగౌరవ సభను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లంబాడీ సంఘాల నాయకులు, లంబాడీలు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో లంబాడీ నాయకులు కరాటే రాజు, సంపత్‌నాయక్, రవీందర్‌నాయక్, శరత్‌నాయక్, బంజారా జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు కె.గాంధీనాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు ముడావత్ శ్రీనివాస్‌నాయక్, రామాతు సురేష్‌నాయక్ ఉన్నారు.

మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచకుంటే పోరాటాలే

ఎల్‌బీనగర్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచకుంటే పోరాటాలు చేపడతామని తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసు రత్నం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జీహెచ్‌ఎంసీ ఎల్‌బీనగర్ జోన్ సరూర్‌నగర్ పరిధిలోని సర్కిల్ కార్యాలయాల సముదాయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి, రాష్ట్ర కోశాధికారి హరినాథరావు, రంగారెడ్డి మున్సిపల్ సంఘం ఉపాధ్యక్షుడు మద్దిలేటి, కార్మికులు లక్ష్మి, అండాలు, పద్మ, దయాకర్, శ్రీరాములు, హరిబాబు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణ ప్రతీ ఒక్కరి బాధ్యత : ఏసీపీ

మన్సూరాబాద్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణలో ప్రతీ పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని ఎల్బీనగర్ ఏసీపీ ఎ.కృష్ణయ్య పేర్కొన్నారు. రాచకొండ కమిషనర్ ఆదేశాల మేరకు నాగోల్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం బండ్లగూడ చౌరస్తా వద్ద చేపట్టిన 'విజిబుల్ పోలీసింగ్'లో ఏసీపీ పాల్గొన్నారు. ఇందులో భాగంగా వాహనాల తనిఖీతో పాటు వాహనదారులు, పాదచారులకు ట్రాఫిక్ నియమాలు, సైబర్ క్రైం పట్ల జాగ్రత్తలు, నేరాల నియంత్రణలో సీసీటీవీల ఉపయోగాలు, మహిళలు, వృద్ధులు, చిన్నారులపై జరిగే దారుణాలు, డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాగోల్ ఎస్ఐలు శివ నాగప్రసాద్, రమేష్, దశరథ, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న 54 మొబైల్ ఫోన్ల అప్పగింత

చాదర్‌ఘాట్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): వివిధ ప్రాంతాల్లో చోరీకి గురైన మొబైల్ ఫోన్లలో సైదాబాద్, మాదన్నపేట క్రైం పోలీసులు రికవరీ చేసిన 54 మొబైల్ ఫోన్లను ఫిర్యాదుదారులకు తిరిగి అప్పగించారు. సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్యకుమార్ చేతుల మీదుగా రికవరీ చేసిన 54 మొబైల్ ఫోన్లను అప్పగించారు. కార్యక్రమంలో సైదాబాద్ ఏసీపీ సోము వెంకట్‌రెడ్డి, సైదాబాద్, మాదన్నపేట ఇన్‌స్పెక్టర్లు చంద్రకుమార్, అంజనేయులు పాల్గొన్నారు.

బీసీ అడ్వకేట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం

ఎల్‌బీనగర్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): బీసీ అడ్వకేట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన దూగుంట్ల శ్రీధర్‌ను న్యాయవాదులు సన్మానించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో అడ్వకేట్స్ సహకార సంఘం డైరెక్టర్ ఇంద్రవర్ధన్‌గౌడ్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సన్మానించారు. కార్యక్రమంలో న్యాయవాదులు వీరమళ్ల రామ్‌నర్సింహగౌడ్, రాకేష్, గంగపురం రాజు, మురళి, రాంసింగ్‌నాయక్, మీనాక్షి, సమీర్, అనురాగ్, శ్రీకర్ పాల్గొన్నారు.

మాగ్నా జూరిస్ లా ఎగ్జిబిషన్-2025

దిల్‌సుఖ్‌నగర్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): సమకాలిన చట్టపరమైన సమస్యలపై వినూత్న ఆలోచనలు, పరిశోధన, దృక్పథాలకు ఎల్బీనగర్‌లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ లా కాలేజీ ఫర్ ఉమెన్‌లో శుక్రవారం నిర్వహించిన మాగ్నా జూరిస్ లా ఎగ్జిబిషన్-2025 అద్దం పట్టింది. రిటైర్డ్ జడ్జి జస్టిస్ ఎ.వెంకటేశ్వర్‌రెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీవాణి లా విద్యార్థులకు న్యాయపరమైన, చట్టపరమైన అవగాహన కల్పించారు. ప్రోటోలాబ్ ఫోరెన్సిక్ విభాగం డైరెక్టర్ ఇ.మోహన్ ఇటీవల జరుగుతున్న కేసుల్లో ఫోరెన్సిక్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రత్యేక ఆహ్వానితులు మేకా లోకనాథ్, వివేకానందరెడ్డి, విజయకుమార్, నర్సింహ, సురేష్, అనీల్‌సేన్, సురేందర్‌లు న్యాయరంగంలో నిరంతర ఆవిష్కరణల కోసం చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

సాయుధ పోరాట అమరుల త్యాగాలను మరవద్దు

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరుల త్యాగాలను మరిచిపోవద్దని సీపీఐ అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యదర్శి అజ్మీర్ హరిసింగ్‌నాయక్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కుంట్లూర్ ఆర్ఎన్ఆర్‌కాలనీ ఫేజ్-1లో నిర్వహించిన కార్యక్రమంలో హరిసింగ్‌నాయక్, మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను హరిసింగ్‌నాయక్ ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాయుధ పోరాటంతోనే నిజాం మెడలు వంచి తెలంగాణ ప్రాంతానికి విముక్తి లభించిందన్నారు. పోరాటంలో అమరులయిన వారిని ఎల్లప్పుడు గుర్తుచేసుకోవాలన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో ప్రజల హక్కుల సాధన కోసం సీపీఐ ఆధ్వర్యంలో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి నర్సింహ, మాసయ్య, కలమంద, కాసీం, కురుమయ్య, అనూష, స్వామి, బాలపీర్, బాల్ ఎల్లయ్య, కాశయ్య, శ్రీను, చిన్నమ్మ, పద్మ, లక్ష్మి పాల్గొన్నారు.